క్లుప్తంగా

కొత్త చట్టంతో వైద్యులకు ఉపశమనం



మాట్లాడుతున్న డాక్టర్ పుల్లారావు

నల్లగొండ టౌన్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం వల్ల వైద్యులు రోగులకు వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏసీహెచ్ పుల్లారావు అన్నారు. శనివారం స్థానిక ఐఎంఏ భవన్‌లో జరిగిన నీలగిరి ఐఎంఏ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

మునుగోడు: మునుగోడు నియోజకవర్గంలోని పురాతన దేవాలయాలను గుర్తించి వాటి అభివృద్ధికి నిధులు కేటాయించాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్‌గౌడ్ కోరారు. ఈమేరకు శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాద్‌లో కలిశారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

మునుగోడు: బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న కోరారు. శనివారం మునుగోడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బాల్యవివాహాలను అడ్డుకోవాలని, ఆడ పిల్లల నిష్పత్తిని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రంగమ్మ, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం భిక్షం గౌడ్, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అధిక ధరల విక్రయాలను నిర్మూలించాలి

చండూరు : కల్తీ ఆహార పదార్థాలు విచ్చలవిడిగా మార్కెట్లో విక్రయిస్తున్నారని అధిక ధరలకు విక్రయిస్తున్న అధికారులు నియంత్రించడంలో విఫలమయ్యారని నల్లగొండ జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ అధ్యక్షుడు ఏ. హిమగిరి అన్నారు. ఆయన శనివారం చండూరులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆహార పదార్థాల కల్తీ నిరోధక శాఖ అధికారులు, తూనికల కొలతల శాఖ అధికారులు డిప్యూటేషన్ల పేరుతో విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపించారు. అధికారులు విధి నిర్వహణలో తనిఖీ చేసి నియంత్రించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మర్రిగూడ: మండలంలోని కమ్మగూడ గ్రామానికి చెందిన బొడ్డు అల్లయ్య అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థికసాయంగా రూ.10వేలను పంపించారు. ఆ నగదును సర్పంచ్ మార్నేని నిర్మలలూర్దయ్య శనివారం అందజేశారు. ఆయన వెంట కొయ్య మేల్కి, కొయ్య ఆరోగ్యం, మార్నేని అనిల్, వార్డు సభ్యులు రాములు, మార్నేని కిరణ్, సుమన్, తోమస్ తదితరులున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

నార్కట్‌పల్లి : షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. ఈ ఘటన నార్కట్‌పల్లి మండలం నెమ్మాని గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కుర్రె సత్యనారాయణ ఇంట్లో ఎవరూ లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ జరిగి దగ్ధమైంది. విషయం తెలుసుకున్న నార్కట్‌పల్లి మాజీ జెడ్పీటీసీ అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. వారి వెంట మాజీ జెడ్పీటీసీ దూదిపేట సత్తయ్య, బత్తుల ఉషయ్య, సత్తయ్య, సిద్దగాని స్వామి, కొండయ్య, శ్రీనివాస్, చర్చి ఫాదర్ జయరాజు, అంజయ్య తదితరులున్నారు.

అభయాంజనేయస్వామికి కిరణ్‌కుమార్‌రెడ్డి పూజలు

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ అర్చకులు వల్లూరి నర్సింహమూర్తి ఆశీర్వచనం చేశారు. అనంతరం వెలిమినేడు, చిట్యాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కలిశారు.

సెమినార్‌కు ఆహ్వానం

శాలిగౌరారం : మండలంలోని పెర్కకొండారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గెండల శ్రీనివాస్‌కు జాతీయ సైన్స్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు ఆహ్వానం వచ్చింది. హర్యానా రాష్ట్రంలోని ఫరీదాబాద్‌లో 2024 జనవరి 17 నుంచి 20 వరకు నాలుగు రోజులపాటు జరగనున్న ×ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌×లో భాగంగా నిర్వహించే 'నేషనల్ సైన్స్ టీచర్ వర్క్‌షాప్'లో పాల్గొనడానికి వెబ్‌సైట్ ద్వారా ఆహ్వానం అందినట్లు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ఆయన తెలిపారు.

ఆలయాలకు 'ముక్కోటి' శోభ

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శనివారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు తెల్లవారుజాము నుంచే బారులు దీరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు చేశారు. నల్లగొండలోని రామగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణాలు నిర్వహించారు.

- సాక్షి, నెట్‌వర్క్



రామాలయంలో స్వామి వారి దర్శనానికి బారులుదీరిన భక్తులు



రామాలయంలో పూజలో పాల్గొన్న బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఈఓ జయరామయ్య తదితరులు



బీట్ మార్కెట్‌లోని రామకోటి స్తూప దేవాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



వీటీ కాలనీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి అలంకరణ



కట్టంగూర్ : ఆలయంలో మహాయజ్ఞం చేస్తున్న భక్తులు



శాలిగౌరారం : గరుడవాహనంపై ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న అర్చకులు



సిద్దార్థ కాలనీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద స్వామి వారి ఊరేగింపు

పానగల్లులో జిల్లా జడ్జి పూజలు

రామగిరి(నల్లగొండ) : ముక్కోటి ఏకాదశి సందర్భంగా పానగల్లులోని శ్రీ అలివేలు మంగ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉత్తర ద్వార దర్శన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి నాగరాజు దంపతులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ బుర్రి రజిత యాదగిరి, నూకల నరసింహారెడ్డి తదితరులు పాల్గొని పూజలు చేశారు.



పూజల్లో పాల్గొన్న జిల్లా జడ్జి నాగరాజు దంపతులు

పాలెంలో ఎమ్మెల్యే పూజలు

నకిరేకల్ : నకిరేకల్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలతో పాటు మండలంలోని పాలెం గ్రామంలోని శ్రీ లక్ష్మీనర్సింహ్మాస్వామి, చందుపట్లలోని శ్రీసీతారామా దేవాలయాల్లో శనివారం వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా ఆలయాల్లో స్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. పాలెంలోని శ్రీలక్ష్మీనర్సింహ్మా స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం, పుష్ప దంపతులు ఉత్తరద్వారా దర్శనం చేసుకున్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు

క్రైస్తవుల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్: క్రైస్తవుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న కానుకలను శనివారం నకిరేకల్‌లోని శకుంతల ఫంక్షన్ హాల్‌లో క్రైస్తవులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాస్టర్లు ప్రార్థనలు చేశారు. సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. పాస్టర్ వేముల హనోక్ అయోధ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు, ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, తహసీల్దార్ ప్రసాద్‌నాయక్, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య, పాస్టర్లు ఆదిమల్ల అందయ్య, తీగల జాన్సన్, జిల్లా శాంతికుమార్, సందీప్‌జాషువా పాల్గొన్నారు.



నకిరేకల్ : క్రిస్టియన్లకు ప్రభుత్వ కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

ఎంపీ నిధులతో బోరుమోటారు ఏర్పాటు



ఆకారంలో శ్మశానవాటికలో బోరుమోటారును ప్రారంభించిన సర్పంచ్, ఎంపీటీసీ, నాయకులు

శాలిగౌరారం: రాష్ట్ర రోడ్లుభవనాల శాఖ మంత్రి, మాజీ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎంపీ నిధుల నుంచి శాలిగౌరారం మండలంలోని ఆకారం గ్రామంలో ఎస్సీ శ్మశానవాటికలో రూ. 1.20 లక్షల వ్యయంతో నూతనంగా వేసిన బోరుమోటారును శనివారం గ్రామ సర్పంచ్ కందాల సమరంరెడ్డి, ఎంపీటీసీ వలిశెట్టి చంద్రకళదశరథలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోతుగంటి భిక్షపతి, చర్చి ఫాదర్ ఉదయ్‌కుమార్, నాయకులు వలిశెట్టి సైదులు, జవాజి నాగరాజు, అయితగోని వెంకన్న, జాన్‌వెస్లీ, జనార్ధన్, సైదులు, అబ్రహం, ఏసు, బిక్షం, మల్లేష్, నర్సింహ, ప్రభుదాసు పాల్గొన్నారు.

'కృష్ణశబ్దం'పై కూచిపూడి నృత్య ప్రదర్శన

చిట్యాల: పట్టణంలోని ఠాగూర్ స్కూల్‌కు చెందిన పెద్ది సరయు హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభ ఆడిటోరియంలో శనివారం కూచిపూడి నృత్య ప్రదర్శన చేసింది. శ్రీశ్యామ గాయత్రి మ్యూజిక్ అకాడమీ దశమ వార్షికోత్సవంలో భాగంగా ఈ నృత్య ప్రదర్శలను జరిగాయి. ఈ ప్రదర్శనల్లో పాల్గొన్న సరయు కృష్ణశబ్దం గీతంపై కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ చిల్లా శివపార్వతి, ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, ప్రముఖ సినీ నేపథ్య గాయని గాయత్రి నారాయణ, జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, అకాడమీ ఇన్‌చార్జ్‌లు మేఘన, శాంతి పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న చిట్యాలకు చెందిన సరయు

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ: 2024 –25 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని నల్లగొండలోని జీవీ గూడెంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, (సీఓఈ) ప్రిన్సిపాల్ డాక్టర్ పి.లలిత కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం టీజీసెట్.సీజీజీ గొ.ఇన్ వెబ్ సైట్‌ను సంప్రదించాలని కోరారు.

పేదల సంక్షేమమే రాజగోపాల్ రెడ్డి లక్ష్యం

మునుగోడు: మునుగోడు నియోజకవర్గంలో పేద ప్రజల సంక్షేమమే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రధాన లక్ష్యమని డీసీసీబీ డైరెక్టర్, మునుగోడు పీఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో గల బెల్ట్ దుకాణాలని మూసివేయించడాన్ని హర్షిస్తూ శనివారం మునుగోడులోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే ఆదేశాలను గౌరవిస్తూ గ్రామాల్లో మద్యం విక్రయాలని నిరోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్ల లింగస్వామి, ఎండీ అన్వర్, పాల్వాయి జితేందర్ రెడ్డి, పందుల నర్సింహ, పాల్వాయి చెన్నారెడ్డి, బొల్లం వెంకన్న, సింగం గిరి, పందుల అశోక్, మునుగోటి సాయి, బోడ్డు యాదయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేయాలి

చండూరు: వచ్చే నెల 26న భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపక దినోత్సవం రోజున చండూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎర్రజెండాలు ఎగురవేయాలని సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కోరారు. శనివారం చండూరులోని సీపీఐ కార్యాలయం మాదగోని నరసింహ భవనంలో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో పది సంవత్సరాల కేసీఆర్ నియంతృత్వ పాలనతో ప్రజలు విసుగు చెంది కాంగ్రెస్ భుత్వానికి పట్టం కట్టారన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, నూతన పెన్షన్స్ వంటి హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, మండల పార్టీ కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు బొడ్డు వెంకటేశ్వర్లు, తిపర్తి రాములు, బరిగేల వెంకటేష్, దోటి వెంకన్న, గంటా రమేష్, జెల్లా శ్రీను, సీహెచ్ ఉషయ్య, పల్లె నరసింహ, గడ్డం నవీన్, శివర్ల లింగస్వామి, పల్లె శంకరయ్య, మాధగోని శ్రీశైలం, కాశమల్ల శ్రీను, దోటి యాదయ్య, కొండ్రెడ్డి సాయి పాల్గొన్నారు.



చండూరులో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

వరి సాగుపై విద్యార్థులకు అవగాహన

చిట్యాల: రైతు దినోత్సవం సందర్భంగా శనివారం చిట్యాల పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థులు వట్టిమర్తి గ్రామ శివారులోని పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా పొలంలో కూలీలతో కలిసి వరినాట్లు వేశారు. పంట పొలాలు, వ్యవసాయం, సాగు విధానాలు, వ్యవసాయం ప్రాధాన్యత వంటి అంశాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్, ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్‌నేత, ఉపాధ్యాయులు నమ్ముల ఆనంద్, షమీమున్నిసా బేగం పాల్గొన్నారు.



వట్టిమర్తి గ్రామంలోని వ్యవసాయ పొలంలో వరి నాట్లు వేస్తున్న విద్యార్థులు

ఆకట్టుకున్న ఎగ్జిబిషన్



నకిరేకల్ : మండలంలోని నోముల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జీవ పరిణామం, జీవ వైవిధ్యం అనే అంశాలపై జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈ ఎగ్జిబిషన్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాలు సుందరి ప్రారంభించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, ఉపాధ్యాయులు బొబ్బిలి కవిత, పద్మ, పీఈటీ నారగోని లక్ష్మి, ఆర్ట్ ఇన్‌స్ట్రక్టర్ గోపి, వెంకన్న, వెంకటయ్య పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీనర్సింహ స్వామి కల్యాణం

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి మండలం మాండ్ర గ్రామ శివారులోని స్వయంభూ శ్రీ ఉత్తరగిరి కరుణాలక్ష్మి నర్సింహస్వామి దేవాలయంలో శనివారం స్వామిఅమ్మవార్ల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఉత్తరపల్లి నర్సింహాచార్యులు, ఉత్తరపల్లి మణికంఠాచార్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిపించారు. కార్యక్రమంలో సిద్దాంతి చేతోజు సత్యనారాయణ శాస్త్రి, శశిధర్ శాస్త్రి, మాండ్ర సర్పంచ్ సౌమ్య, రమేష్, రాములు, రాజేశ్వరి, పండు, బండ నర్సిరెడ్డి, లక్ష్మయ్య, గుండె భిక్షం, ప్రజ్ఞాపురం లింగస్వామి, బండ శంకర్‌రెడ్డి, మల్లెబోయిన నర్సింహ, ఉపమ్మ, కోళ్ల రామకృష్ణ తదితరులున్నారు.

కులమతాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలు

రామగిరి(నల్లగొండ): తెలంగాణ ప్రభుత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రిస్మస్ పండుగ దుస్తుల పంపిణీ కార్యక్రమం శనివారం నల్లగొండ పట్టణంలో నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ ఆర్డీఓ ఎస్.రవి ఆధ్వర్యంలో క్రిస్టియన్లకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి, కనగల్ మండల తహశీల్దార్‌లు, క్రిస్టియన్ ప్రతినిధులు ప్రీతి ప్రశాంత్, పి.జె జేమ్స్, క్రిస్టఫర్, కత్తి డేవిడ్‌రాజ్ పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో..

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శాంతా మేరీ కేక్‌కట్ చేసి క్రీస్తు సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ నీలా మాధవి, శౌరీలు, రత్నమేరీ, గఫార్ పాల్గొన్నారు.

క్రిస్టియన్ మైనార్టీ నేతలకు కంచర్ల శుభాకాంక్షలు

నల్లగొండ టూటౌన్: నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శనివారం లెప్రసీ హెల్త్ సెంటర్‌లో సుపీరియర్ సిసిలియా, డైరెక్టర్ సిస్టర్ అంబిక, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పసల సౌరయ్యలను కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

పెన్షనర్స్ భవన్‌లో..

నల్లగొండ టౌన్: నల్లగొండ పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో శనివారం క్రిస్మస్ వేడులకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ప్రదీప్, ఎస్.లాజరస్, అబ్రహం, ప్రభుచరణ్, రేఖల భద్రాద్రి, ప్రకాష్ మోహన్‌రావు, శ్రీశైలం, మార్తమ్మ, అంజనేయులు, హుసేన్, సత్యనారాయణ, వాసుదేవ్, గజవెల్లి సత్యం, యాదగిరి పాల్గొన్నారు.

ఐఎంఏ భవన్‌లో క్రిస్మస్ వేడుకలు

నల్లగొండ టౌన్: క్రిస్మస్ వేడుకలను శనివారం స్థానిక ఐఎంఏ భవన్‌లో నీలగిరి ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. చిన్నారులు డ్యాన్స్‌లు, పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్, డాక్టర్లు ప్రవీణ్, త్రివేణి, హనుమంతు, లావణ్య, ఉదయ్, రాజశేఖర్‌రెడ్డి, పుల్లారావు, లీలావతి, రాజేశ్వరి, విజయ్, శ్రీకాంత్‌రెడ్డి, అరుంధతి, అనిత, పద్మ, అరుణ, వినయ్, తేజస్వి, విశ్వకర్‌రెడ్డి, విశ్వజ్యోతి, గౌరీశ్రీ, శశాంక్, రామచంద్ర పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపాల్ శాంతామేరీ



నల్లగొండలో కేక్ కట్ చేస్తున్న ఆర్డీఓ రవి, తహసీల్దార్లు, క్రిస్టియన్ ప్రతినిధులు

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం అందిస్తున్న దుస్తులను నార్కట్‌పల్లిలోని సీఎఫ్‌జీ చర్చిలో శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. అనంతరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి ఎంపీడీఓ యాదగిరి, ఆర్ఐ తరుణ్, నార్కట్‌పల్లి గ్రామ సర్పంచ్ శ్రవంతి, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలో..

చిట్యాల: చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని విజయవాణి విద్యానికేతన్ హైస్కూల్‌లో శనివారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు శాంతాక్లాజ్‌తో పాటు వివిధ వేషధారణలలో అలరించారు. కార్యక్రమంలో ఆ స్కూల్ ప్రిన్సిపాల్ వలిగొండ శంకర్, కరస్పాండెంట్ అర్రూరీ రాజు, ఉపాధ్యాయులు స్వరూప, సంగీతా, సుజాత, స్రవంతి, సుచరిత, మాధవి, ప్రవల్లిక పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

చండూరు: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని చండూరు ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో శనివారం క్రిస్టియన్లకు ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను ఆర్డీఓ దామోదర్ రావు, ఎంపీపీ పల్లె కళ్యాణి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎంపీడీఓ యాకూబ్ నాయక్, డిప్యూటీ తహసీల్దార్ వర ప్రసాద్, డీటీ దీపక్, సీనియర్ అసిస్టెంట్ సైదులు, పాస్టర్లు పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ: కుల మతాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మర్రిగూడ మండలంలోని రాజాపేటతండాలో గల ఎబినేజర్ ప్రార్థన మందిరంలో క్రైస్తవులకు గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 135 మందికి గిఫ్ట్స్ ప్యాక్‌లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ బక్క శ్రీనివాస్, డీటీ జూటూరు తారకరామన్, సర్పంచ్ నూన్సావత్ సక్కుబాయి బిచ్చనాయక్, ఆర్ఐ బషీర్, ఇబ్రహీం, ప్రకాశ్, శ్రీనివాస్, అనంతం పాల్గొన్నారు.

క్రిస్మస్ దుస్తుల పంపిణీ

నాంపల్లి : క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం నుంచి మంజూరైన దుస్తులను నాంపల్లిలో శనివారం లబ్ధిదారులకు స్థానిక తహసీల్దార్ దేవసింగ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దయాకర్‌రెడ్డి, లబ్ధిదారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

క్రిస్మస్ దుస్తుల అందజేత

చిట్యాల: క్రైస్తవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాల పట్టణంలోని మౌంట్ సీయోను చర్చిలో శనివారం రాత్రి నిర్వహించిన దుస్తుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.దశరథ, క్రైస్తవ సంఘం ప్రతినిధులు పోకల అశోక్, రేచల్‌సేతు, కౌన్సిలర్‌లు బెల్లి సత్తయ్య, కోనేటి క్రిష్ణ, జమాండ్ల జయమ్మ శ్రీనువాస్‌రెడ్డి, జిట్ట పద్మ బోందయ్య పాల్గొన్నారు.



క్రిస్టియన్ మైనార్టీ నాయకులకు బొకే అందజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు చెబుతున్న కంచర్ల భూపాల్‌రెడ్డి



చిట్యాల: వెలిమినేడులో విజయవాణి స్కూల్‌లో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా వివిధ వేషధారణలో పాల్గొన్న చిన్నారులు



చండూరులో దుస్తులు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ, ఎంపీపీ

కాంగ్రెస్‌తోనే పేద క్రైస్తవుల అభివృద్ధి

మునుగోడు: కాంగ్రెస్ ప్రభుత్వంతో రాష్ట్రంలోని పేద క్రైస్తవులు అభివృద్ధి చెందుతారని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ చైర్మన్ నారబోయిన స్వరూప రాణిరవి అన్నారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని ప్రభుత్వం పేద క్రైస్తవులకు అందించిన ఉచిత దుస్తువులను శనివారం మునుగోడులో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. నరేందర్, ఎంపీడీఓ ఆర్. భాస్కర్ గౌడ్, మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, డీటీ నరేష్ ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నకిరేకల్: నకిరేకల్‌ని శ్రీ సరస్వతి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు.. ఉపాధ్యాయులు, గవర్నర్, ముఖ్యమంత్రి, కలెక్టర్ తదితర పాత్రల్లో అలరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మారుపాక నర్సయ్య అభినందించారు.



శ్రీ సరస్వతి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు